ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 29.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశానికే వెన్నెముక లాంటి , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

2. డబుల్ ఇంజన్ సర్కారు వల్ల పలు రాష్ట్రాలు పురోభివృద్ధి చెందుతున్నాయని.. తెలంగాణలో కూడా అదే మార్పు జరగాలని బిజేపి జాతీయ అధ్యక్షుడు నితీన్ నబిన్ ఆకాంక్షించారు.

3. వైమానిక, రక్షణ రంగాలకు సంబంధించిన అంతర్జాతీయ వ్యాపార సదస్సు ఏరోమార్ట్ హైదరాబాద్ 2026 రేపటి నుండి జులై 2వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ లో జరుగుతుంది.

4. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఈరోజు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**పొన్నం ప్రభాకర్**

రైతు దేశానికి వెన్నెముక అని , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు ఏరువాక పౌర్ణమి సందర్భంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్ల గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నాగలి

దున్ని విత్తనాలు చల్లారు.   ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి     ... రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడి రైతులు పాడి పంటలతో, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భూమాతను ప్రార్థిస్తూ వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించామన్నారు.

బైట్ ... మంత్రి పొన్నం ప్రభాకర్

పిటిసి, సిద్దిపేట

**నితిస్ సమ్మేళనం**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా , ఘట్ కేసర్ లోని ఓ విద్యాసంస్థలో ఇవాళ జరిగిన విద్యార్థుల సమ్మేళనంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పాల్గొన్నారు. వికసిత భారత్ అంశంపై జరిగిన ఈ సమ్మేళనంలో నబిన్ ప్రసంగిస్తూ ... డబల్ ఇంజన్ సర్కారు వల్ల అనేక రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నాయని.. తెలంగాణలో కూడా అదే మార్పు జరగాలని ఆకాంక్షించారు.

బైట్ -  నితిన్ నబిన్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానంగా వివరణ ఇచ్చారు. ఈ సమ్మేళనంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కూడా పాల్గొన్నారు.

పిటిసి, మేడ్చల్

**ఏరో మార్ట్**

వైమానిక,  రక్షణ రంగాలకు సంబంధించిన అంతర్జాతీయ వ్యాపార సదస్సు ఏరోమార్ట్ హైదరాబాద్ 2026 రేపటి నుండి జులై 2వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ లో జరుగుతుంది. ఈ మూడు రోజుల సదస్సుకు 25 దేశాల నుండి 400కు పైగా సంస్థల నుండి 12  వందల మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొంటారు. సదస్సులో 10     వేలకు పైగా ముందస్తు  B2B  వ్యాపార సమావేశాలు నిర్వహి  స్తారు. బోయింగ్ ,  ఎయిర్ బస్ ,  లాక్ హీడ్

మార్టిన్, జీఈ ఏరో స్పేస్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో పాటు భారతీయ MSMEలు పాల్గొంటున్న ఈ సదస్సు.. భారత్‌ను ప్రపంచ వైమానిక తయారీ కేంద్రంగా నిలిపే లక్ష్యంతో జరుగుతోంది.

డెస్క్

**వివేక్ వెంకటస్వామి**

మంచిర్యాల జిల్లా మందమర్రిలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో జర్మనీ భాషా శిక్షణ తరగతులను ఈరోజు ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించారు. యువత జర్మనీ భాష నేర్చుకుని విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. తెలంగాణకు చెన్నూరు నియోజక వర్గం రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో బీఎల్ఏ లతో సమావేశమైన మంత్రి... ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.

బైట్ ... మంత్రి వివేక్ వెంకటస్వామి

పిటిసి, మంచిర్యాల

**తుమ్మల**

ఏరువాక పున్నమి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలోని రైతులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పొలం దున్నే నాగలికి , నాగలి పట్టే చేతులకు వందనం అర్పిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ఈ సీజన్‌లో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించిన మంత్రి.. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని , వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని రైతన్నలకు విజ్ఞప్తి చేశారు.

పీఎస్

**వర్షం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిన్న భారీ నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. జనగామ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షపాతం నమోదయింది.

మరోవైపు.. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిన్న వర్షం కురిసింది. అత్యధికంగా కోనరావుపేట మండలంలో 73.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని సిపిఓ శ్రీనివాసచారి తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లాలో 18.2 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదయ్యింది.

మరోవైపు.. హన్మకొండ, వరంగల్ జిల్లాలలో ఆశించిన మేరకు వర్షపాతం నమోదు కావడం లేదు. గత 24 గంటల్లో వరంగల్ జిల్లాలోని 11 మండలాలలో జిల్లా వ్యాప్తంగా సగటున 5.9 మిల్లీ మీటర్ల తేలికపాటి వర్షపాతం నమోదయింది. దుగ్గొండి , నల్లబెల్లి మండలాలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

పిటిసి, జనగామ, సిరిసిల్ల, ఆసిఫాబాద్, వరంగల్

**వాతావరణం**

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఈరోజు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. అలాగే, రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎస్

**డ్రగ్స్**

డ్రగ్స్ రహిత ములుగు జిల్లా నిర్మాణమే లక్ష్యమని జిల్లా సంక్షేమశాఖ అధికారి ప్రేమలత అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ...

బైట్ - ప్రేమలత

పిటిసి, ములుగు

**పద్మశ్రీ**

పద్మశ్రీ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి. విజయానంద రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో సన్మాన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ... పద్మశ్రీ పురస్కారం గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ప్రజలకు, ముఖ్యంగా క్యాన్సర్ బాధితులకు మరింత అంకితభావంతో వైద్య సేవలు అందిస్తానని తెలిపారు.

Byte ... డాక్టర్ పి. విజయానంద రెడ్డి

పిటిసి, Mahabubnagar

**కరీంనగర్ మానేరు జలాశయం**

కరీంనగర్ జిల్లాలో ప్రధాన సాగునీటి త్రాగు నీటి అవసరాలు తీర్చే దిగువ మానేరు జలాశయంలో రోజు రోజుకు నీటి నిలువ తగ్గిపోతోంది. పూర్తి సమాచారం మా ప్రతినిధి సంపత్ కుమార్ అందిస్తారు.

వాయిస్ కాస్ట్ ... సంపత్ కుమార్, కరీంనగర్

పిటిసి, కరీంనగర్

**గణాంక దినోత్సవం**

ఈరోజు జాతీయ గణాంక దినోత్సవం జరుపుకుంటున్నారు. ఖచ్చితమైన ఘనంగాలు దేశ ప్రగతికి పునాది వేస్తాయి. సరైన డేటా ఆధారంగా తీసుకున్న నిర్ణయాలు సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తాయి. ఆధునిక భారత గణాంక పితామహుడు ' అయిన ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

జీఎస్

**నబిన్ వరంగల్**

బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ తో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఈరోజు హనుమకొండ , వరంగల్ జిల్లాలలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం హరిత కాకతీయ హోటల్ కు చేరుకోనున్న నితిన్ నబిన్ గిరిజన నాయకులు , సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో విజయ సంకల్ప సమ్మేళనంలో భాగంగా ఉమ్మడి జిల్లా బూత్ అధ్యక్షులు, పార్టీ నేతలకు
మార్గ నిర్దేశం చేస్తారు. సాయంత్రం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని తిరిగి హైదరాబాద్ కు ప్రయాణమవుతారు.

పిటిసి, వరంగల్

**స్కూల్**

ప్రభుత్వం ఆమోదించిన నమూనా ప్రకారం, నాణ్యతలో రాజీ లేకుండా గడువులోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**బీజేపీ ఎమ్మెల్యే**

ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో రెవెన్యూ భవనాల నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరైనట్లు సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. నూతన మండలాలకు సొంత రెవెన్యూ భవనాల కోసం తాను చేసిన కృషి ఫలించిందని, భవనాల మంజూరుకు సహకరించిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్